VISALAANDHRA VIJAYAWADA Phone No. 37?

4 పేజీలు ( ) నయాపైసలు రిజిస్టర్డు నెం. A 193

శాంతిదూతగా ప్రధాని నెహ్రూ

[illegible]

అంబాలా, మార్చి 1

ప్రాక్ పశ్చిమాలమధ్య శత్రుత్వం ... సమావేశం ఏర్పాటు చేయడానికి ప్రధాని ... కాంగ్రెసు శాసనసభలో ప్రసంగిస్తూ ... శ్రీ ... అన్నారు.

విశాలాంధ్ర

206146

Iris Inks for
ALL PENS IN FIVE COLOURS
RECHLAB'S Iris INK
ఐరిస్ సిరాలు
[illegible]
Research Chemical Laboratories,
Madras-4, Bangalore-5, New Delhi-1.

7 సంపుటి] విజయవాడ • 2 మార్చి 1959 • సోమవారం [సంచిక 339

రూ.82 కోట్ల లోటుతో పార్లమెంటులో కేంద్రబడ్జెట్ ప్రతిపాదన

మొత్తం ఆదాయం రూ. 757 కోట్ల 51 లక్షలు, ఖర్చు రూ. 839 కోట్ల 18 లక్షలు

సివిల్ ఖర్చులు రూ 596 కోట్లు, రక్షణకు రూ 242 కోట్లు

వచ్చే ఏడాదిలో ప్రణాళిక అమలుకు రూ 843 కోట్లు కేటాయింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయి 1959 - 60 సంవత్సరానికి భారత ప్రభుత్వ బడ్జెట్‌ను నేడు పార్లమెంటుకు సమర్పించారు. ఆదాయం రూ 757 కోట్ల 51 లక్షలు కాగా ఖర్చు రూ 839 కోట్ల 18 లక్షలుంది. అంటే: రూ 81 కోట్ల 67 లక్షల లోటు.

రక్షణ సర్వీసులపై ఖర్చు 242 కోట్ల 68 లక్షలుంది. అంటే ఈ సంవత్సరంలో ఖర్చు చేసిన దానికంటే 24 కోట్ల 19 లక్షల రూపాయలు తక్కువన్నమాట.

సివిల్ ఖర్చులు వచ్చే సంవత్సరానికి 596 కోట్ల 50 లక్షలు వుండగలవని శ్రీ దేశాయ్ తన బడ్జెట్‌లో పేర్కొన్నారు.

రివైజ్డు అంచనాల ప్రకారం ప్రస్తుత సంవత్సరానికి బడ్జెట్ లో లోటు రూ 59 కోట్ల 95 లక్షలకు పెరగగలదు.

క్రిందటి సంవత్సరం బడ్జెట్ లో 28 కోట్ల రెండు లక్షల రూపాయల లోటుగా చూపెట్టబడింది.

ప్రస్తుత సంవత్సరం ఆదాయంలో 31 కోట్ల 93 లక్షల లోటు రావడానికి కారణం ముఖ్యంగా కస్టమ్స్ ద్వారా రావలసిన ఆదాయం తగ్గిపోవడమేనని ఆయన పేర్కొన్నారు.

వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రణాళిక అమలుకు 843 కోట్ల రూపాయలు కేటాయించబడినాయి. రెవిన్యూ బడ్జెట్ నుండి 150 కోట్లు, పెట్టుబడులబడ్జెట్ నుండి 693 కోట్లును ఇందుకు కేటాయించారు.

ఇదిగాక రైల్వేలు ... కోట్ల రూపాయలు, రాష్ట్రాలు 280 కోట్ల రూపాయలను ఖర్చు పెడతాయి; ఈ విధంగా మొత్తం ప్రణాళికకోసం 1,121 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టబడతాయి.

వచ్చే సంవత్సరం బడ్జెట్ కోసం ఆర్థికమంత్రి 225 కోట్ల రూపాయలను మార్కెట్టులో అప్పు తీసుకోదలచారు. ఇదిగాక 85 కోట్ల రూపాయలను చిన్న మొత్తాల పొదుపు నుండి అప్పు తీసుకోదలచారు.

ఇప్పుడున్న అంచనాల ప్రకారం వచ్చే ఏడాదిలో 337 కోట్ల రూపాయల వరకూ విదేశాలనుండి సహాయాన్ని తీసుకోవచ్చు ననుకొంటున్నారు.

కంపెనీలపై సంపదపన్ను రద్దుకు వ్యాపారవర్గాల హర్షం

ప్రతిపక్ష నాయకుల నిరసన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

నేడు ప్రతిపాదించబడిన కేంద్రబడ్జెట్‌లో కంపెనీలపై సంపదపన్నును, అదనపు లాభాలపన్నును రద్దు చేసినందుకూ, కంపెనీ లాభాలపై విధించే పన్నుల విధానంలో మార్పులను తీసుకొని వచ్చినందుకూ వ్యాపార వర్గాల్లో హర్షాన్ని ప్రకటించారు. ప్రతిపక్ష నాయకులు నిరసనను తెలియజేశారు.

భారత వాణిజ్య, పరిశ్రమల మండలి మాజీ అధ్యక్షుడు శ్రీ బాబూభాయి ... చినాయి బడ్జెట్‌పై తన అభిప్రాయాన్ని వెల్లడిస్తూ పన్నుల విధానంలో పన్ను వొత్తిడి కొంతవరకు తగ్గిందన్నారు.

వ్యాపార వర్గాల ప్రతినిధియైన శ్రీ రామనాథన్ చెట్టియార్, శ్రీ కె. ఆర్. రామకృష్ణగార్లు పత్రికల వారితో మాట్లాడుతూ "కంపెనీలపై సంపదపన్నును రద్దుచేయడంవలన పెట్టుబడులకు ప్రోత్సాహం పెరుగుతుందని" అన్నారు.

కంపెనీల కిచ్చిన ఈ సౌకర్యాలపట్ల ప్రతిపక్షాల నాయకులు తమ నిరసనను తెలియజేస్తున్నారు.

కమ్యూనిస్టు నాయకురాలు శ్రీమతి రేణూచక్రవర్తి యిలా అన్నారు;

"కంపెనీలపై సంపదపన్నును ఆయన ఎలా రద్దుచేయగలరో అర్థం కావడంలేదు"

శ్రీ యస్. యమ్. బెనర్జీ, (స్వతంత్ర సభ్యుడు): సామాన్య ప్రజలు ఎప్పటిలాగానే అవస్థపడుతూ వుంటారు.

శ్రీ త్రిదిబ్‌కుమార్ సింగ్ (సోషలిస్టు) "ఖండసారి పంచదార పరిశ్రమను ... చేశారన్నారు."

లోక్‌సభలో కమ్యూనిస్టు పక్ష ఉప నాయకుడు శ్రీ ... బడ్జెట్‌పై వ్యాఖ్యానిస్తూ ఇలా అన్నారు:

"ప్రణాళికా నిర్వహణకు ప్రభుత్వం ... దేశంలోని పరిశ్రమలు ... చేయటానికి ... పరిశ్రమలు దెబ్బతింటాయి. ఈ పరిశ్రమలన్నీ హెచ్చుగా దెబ్బతిన్న ... ఈ బడ్జెట్ ... ఉన్నది" అన్నారు.

ప్రసో. పార్టీ నాయకుడు, అశోక్ మెహతా ఇలా అన్నారు:

ఈ బడ్జెటు పరిస్థితులకు తగినట్లుగా లేదు. ... ఆర్థికమంత్రి వెలిబుచ్చిన ఆశాభావం నిరాధారం. దేశీయ వనరులను ప్రణాళికా నిర్వహణకు సమీకరించటం అసలు ... ఆ ప్రయత్నం ...

సభ్యుడు శ్రీ హీరేన్ ముఖర్జీ ఇలా అన్నారు:

ఒక మిలటరీ ... ప్రతినిధి ... బడ్జెటును తయారుచేయటం చాలా విచిత్రం. ఈ బడ్జెట్ ఆర్థిక విచిత్రానికి తార్కాణం.

మనం ఈ రోజున ... ఆర్థిక విధానంలో కొన్ని ప్రధానమైన మార్పులు ప్రవేశపెట్టాలి. లేకపోతే పరిస్థితి బాగుపడదు. ఈ బడ్జెట్ ఈ విషయాన్ని తెలియజేస్తున్నది అని కాంగ్రెసుపార్టీకి చెందిన ... అల్వా అన్నారు.

మహావీర్ త్యాగి (కాంగ్రెసు): మన వర్తమానాన్ని భవిష్యత్తుకు తాకట్టు పెట్టే బడ్జెట్ ఇది.

డి. సి. శర్మ (కాంగ్రెసు): ప్రస్తుతానికి ఎట్టి ... కలిగించకపోయినా ఈ బడ్జెట్ భవిష్యత్తులో కొన్ని ఆశలు కలిగిస్తున్నది.

పున్నూస్ (కమ్యూ): ఈ బడ్జెటులో సోషలిజం చిహ్నమేలేదు.

ఆంథోనిపిళ్ళై (ప్రసో): కార్మికుల మీద, మధ్యతరగతి ప్రజలమీద ఆర్థిక భారం అలాగే కొనసాగుతుంది. పంటలు బాగా పండినందువలన ధరలు ఏమైనా తగ్గుముఖం పడతాయనుకున్నా, ఈ పన్నుల ప్రతిపాదనలవలన అలాంటిదేమీ జరగదని, ధరలు పెరుగుతాయని ...

కాంగ్రెసు సభ్యులయిన సుబ్బరాయన్, సుచేత కృపలానీ, తిరుమలరావుగారలు బడ్జెటుపట్ల హర్షం వెలిబుచ్చారు.

అసోసియేటెడ్ ఛేంబర్ ఆఫ్ కామర్సు అధ్యక్షుడు బ్రౌన్, భారత వ్యాపారసంఘ అధ్యక్షులు లాల్‌చంద్ హీరాచంద్, ఇండియన్ బ్యాంకు అసోసియేషన్ అధ్యక్షుడు సి. హెచ్. భాభా, కె. ఆర్. ప్రాఫ్, రామనాథ్ పోద్దార్, తదితర వ్యాపార ప్రతినిధులు, పెట్టుబడిదారులు, బడ్జెటు ప్రతిపాదనల పట్ల సంతృప్తి వెలిబుచ్చారు.

"కంపెనీలపై సంపదపన్నును లోగడ విధించటమే ఒక పొరపాటు. ఇప్పుడు ఆర్థికమంత్రి ఆ పన్నును రద్దుచేయటం చాలా తృప్తికరమైన అంశం" అని సి. హెచ్. భాభా అన్నారు.

వాషింగ్టన్‌కు బ్రిటిష్ ప్రధాని పయనం

మాస్కోనుండి రాగానే తప్పదట

లండన్, ఫిబ్రవరి 27

మాస్కోనుండి తిరిగి వచ్చిన తరువాత కొద్దిరోజుల్లోనే ప్రధాని మాక్మిలన్ తప్పకుండా వాషింగ్టన్ వెళ్తారని అభిప్రాయం లండన్‌లో రోజు రోజుకూ బలపడుతూంది. సోవియట్ నాయకులతో తాను జరిపిన చర్చలను గురించి ఆయన ఐసెన్‌హోవర్‌కి వివరంగా తెలుపుతారని అనుకొంటున్నారు.

వాషింగ్టన్ వెళ్ళటానికి ముందు ఆయన ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీలకు వెళ్ళి ఆ దేశాల ప్రధానులతో సంప్రదింపులు జరుపుతారు.

మాస్కో నుండి మాక్మిలన్ మంగళవారం తిరిగివస్తారని అనుకొంటున్నారు.

మాస్కో యాత్ర నిష్ఫలంకాలేదని వ్యాఖ్య

సోవియట్‌యూనియన్ వెళ్ళడంలో మాక్మిలన్ ఉద్దేశం సోవియట్ నాయకుల మనస్సులో ఏమున్నదో తెలుసుకోవడమే కాబట్టి ఈ యాత్ర నిష్ఫలమేమీ కాలేదని బ్రిటిష్ అధికారవర్గంవారంటున్నారు.

పాకిస్తాన్‌కి బ్రిటన్ అప్పు

లండన్, ఫిబ్రవరి 27

పాకిస్తాన్‌కి బ్రిటన్ ఒక కోటి పౌనులు అప్పు ఇవ్వడానికి ఒడంబడిక కుదిరింది. దీనిపై నేడు లండన్‌లో సంతకాలు జరిగాయి.

వస్తువుల ధరలు హెచ్చుగా ఉన్నమాట వాస్తవం

అయితే ఇకముందు తగ్గవచ్చునని ఆర్థిక మంత్రి మొరార్జీదేశాయి ఆశాభావం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

గత సంవత్సరం దేశంలో ధరలు బాగా పెరిగాయని ఇందుకు ఆహార ధాన్యాల ధరల పెరుగుదల ముఖ్యకారణమని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ దేశాయి నేడు లోక్‌సభలో బడ్జెట్‌పై ప్రసంగిస్తూ అన్నారు. అయితే రాబోవు సంవత్సరంలో ఆహార పరిస్థితి మెరుగుకాగలదనే ఆశాభావాన్ని శ్రీ దేశాయి ప్రకటించారు.

శ్రీ దేశాయి తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"ఈ సంవత్సరం ఆహారోత్పత్తి గతంలోకంటే బాగుపడుతుందని ఆశిస్తున్నాం. పరిశ్రమలలో కూడా అభివృద్ధి ఉంది. అయితే ఈ అభివృద్ధి 1957 కంటె తక్కువగా ఉంది. కొన్ని పరిశ్రమలలో ముఖ్యంగా జౌళిపరిశ్రమ, సిమెంటు ..., వనస్పతి మొదలైన పరిశ్రమల్లో అభివృద్ధి కొంతవరకు ... విదేశీ మారకం కొరతవలన మరి కొన్ని పరిశ్రమలు దెబ్బతిన్నాయి. మరొకవైపు, జౌళ్లు, ఉక్కు, ఇనుము, విద్యుచ్ఛక్తి, యంత్రపరికరాలు మొదలైన వాటిలో అభివృద్ధి చెప్పుకోదగినంతగా ఉన్నది" అని దేశాయి అన్నారు.

ఉక్కు పరిశ్రమ విషయాన్ని ప్రస్తావించి శ్రీ దేశాయి ఇలా అన్నారు:

"ప్రభుత్వ రంగంలో ఉక్కుపరిశ్రమ అనుకున్న విధంగా అభివృద్ధి చెందుతున్నది. భారీ యంత్రాగారాల నిర్మాణానికి ఇంజనీరింగ్ కార్పొరేషన్ ఏర్పరిచాము. ఈ కార్పొరేషన్, ఒక పెద్ద ఫౌండ్రీని, ఒక పెద్ద ఫోర్జిని, భారీయంత్ర నిర్మాణ పరిశ్రమను, ... యంత్రాలు తయారుచేసే ప్లాంటును నిర్మిస్తుంది. భోపాల్‌లో భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ నిర్మాణం అనుకున్న ప్రకారం సాగిపోతున్నది" అని అన్నారు.

దేశంలోని ద్రవ్యచలామణి పరిస్థితిని ప్రస్తావించి దేశాయి ఇలా అన్నారు:

"ద్రవ్య చలామణిలో ... ఏర్పడ్డది. రిజర్వు బ్యాంకు నుండి షెడ్యూల్డు బ్యాంకులు అప్పులు తీసుకున్న మొత్తాలు పడిపోయాయి. బ్యాంకులలో ప్రభుత్వ సెక్యూరిటీలు మాత్రం పెరిగాయి."

ధరల విషయమై దేశాయి ఇలా అన్నారు.

"టోకుధరల సూచి గత సంవత్సరం 106 కాగా, ఈ సంవత్సరం 112 అయింది. ఆహారధాన్యాల ధరలు పెరగటమే ఇందుకు ప్రధాన కారణం. పారిశ్రామిక వస్తువులధరలు మాత్రం పెరగలేదు" అన్నారు.

విదేశీ వ్యాపారం విషయమై శ్రీ దేశాయి ఇలా అన్నారు:

"1958 సంవత్సరం మొదటి మూడు నెల్లలోను, విదేశీ వ్యాపారంలోను 120 కోట్లు లోటు ఏర్పడ్డది. ఆ తరువాత మూడు నెల్లలో మరొక 91 కోట్లు లోటు ఏర్పడ్డది. అనగా మొత్తం ఆరు నెల్లలోను, సుమారు 211 కోట్ల రూపాయిలలోటు ఏర్పడ్డది. ఈ లోటును పూడ్చటానికి గాను విదేశీ మారకం నిల్వలనుండి 36 కోట్ల ... లక్షలు వాడుకున్నాము. మిగతా లోటు విదేశాలనుండి అప్పుల ద్వారాను, తదితర విధాల భర్తీ చేశాము" అని అన్నారు.

శ్రీ దేశాయి తన బడ్జెటు ప్రసంగం ముగిస్తూ ఇలా అన్నారు:

ప్రపంచబ్యాంకు, తదితర దేశాలు మనకు చాలా సహాయం చేస్తున్నాయి. ఈదేశాలన్నిటికీ భారతప్రభుత్వం తన కృతజ్ఞత తెలియజేస్తున్నది.

హక్కుల సంఘానికి తీర్మానం నివేదిక

ఆంధ్ర శాసనసభ స్పీకరు నిర్ణయం

హైదరాబాదు, ఫిబ్రవరి 27

కమ్యూనిస్టు ప్రజాతంత్ర పక్ష సభ్యులు శ్రీయుతులు ఎన్. వి. కె. ప్రసాద్, బి. గోపాలరెడ్డిగార్లు ఆంధ్ర శాసనసభలో ప్రతిపాదించిన హక్కుల తీర్మానాన్ని స్పీకరు హక్కుల సంఘానికి నివేదించారు.

శ్రీ ఎన్. వి. కె. ప్రసాద్, బి. గోపాలరెడ్డిగార్లు తమ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, తాము తమ నియోజకవర్గంలో పర్యటిస్తున్న సందర్భంలో కొందరు అధికారులు ... నారని చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు జోక్యం కల్పించుకొంటూ, ... అవి కల్పితమైన ... జరిగివుండవచ్చునని, మానవులలో సహజంగా వుండే బలహీనతల కారణంగా జరిగే ఘటనలను కూడా ... విచారించటం సమంజసమేనా అని ప్రశ్నించారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ ... అభ్యంతరం చెప్పారు.

స్పీకరు ముఖ్యమంత్రి అభ్యంతరాన్ని ... శ్రీ ... తీర్మానాన్ని హక్కుల సంఘానికి నివేదించారు. (వి. వి.)

పాకిస్తాన్‌కు కొత్తరాజ్యాంగం

లాహోర్, ఫిబ్రవరి 28

తగిన సమయం చూసుకొని పాకిస్తాన్ ప్రజల అభిరుచులకు అనుగుణ్యమైన కొత్తరాజ్యాంగాన్ని ... పాక్ నియంత జనరల్ అయూబ్‌ఖాన్ విలేకరుల సమావేశంలో అన్నారు. తన ప్రభుత్వం నేడు దేశాన్ని ఎదుర్కొంటున్న అనేక ప్రధాన సమస్యల పరిష్కారంపై కేంద్రీకరించి వుందని ఆయన చెప్పుకొన్నారు.

యన్. జీ. వోల సమస్యల పట్ల ప్రభుత్వ వైఖరి గర్హనీయం

ఆంధ్ర శాసనసభలో శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారి విమర్శ

హైదరాబాదు, ఫిబ్రవరి 28

ఎన్. జి. వోల పట్ల ఆంధ్రప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిని బడ్జెటు చర్చలో ప్రసంగిస్తూ కమ్యూనిస్టు సభ్యులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు నిశితంగా ఖండించారు. పెద్ద ఉద్యోగుల జీతనాలు తగ్గించి, చిన్న ఉద్యోగుల జీతనాలు పెంచాలని వారు సూచించారు. (వి. వి.)

వారిలా అన్నారు:

... 59 లక్షల్ని కేటాయించిన ..., ... శ్రీ వెంకటేశ్వర్లు సూచించారు. ... ఈ కేటాయింపులు ఏ పథకాలకోసం ఉద్దేశింపబడ్డాయో ప్రభుత్వం స్పష్టం చేయాలి. లేకుంటే ఈ పద్దులనుండి ఈ మొత్తాలను మినహాయించాలి అని వెంకటేశ్వర్లు సూచించారు. విశ్వవిద్యాలయాలకోసం బడ్జెట్ కేటాయింపులనుగూర్చి ప్రస్తావిస్తూ ఇలా అన్నారు: "ఆంధ్రవిశ్వవిద్యాలయానికి ప్రభుత్వం ఇచ్చే గ్రాంటును 7 లక్షల 16 వేలనుండి 5 లక్షల 16 వేలకు తగ్గించారు. శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయ గ్రాంటు 12 లక్షల 10 వేల నుండి 7 లక్షల 10 వేల వరకు తగ్గించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం గ్రాంటు 57 లక్షలనుండి 52 లక్షలకు తగ్గించారు. ఇది ఉన్నతవిద్య విస్తరణకు దెబ్బ."

తక్కావీ అప్పులు, భూవులకు సబ్సిడీలు ... ప్రభుత్వం ... శ్రీ వెంకటేశ్వర్లు కోరారు. ... రాజ్యాంగం ... చేయాలని ... శ్రీ వెంకటేశ్వర్లు సూచించారు.

... లక్షల రూపాయలు ఖర్చుచేయడం అనవసరమని ఖండించారు. ... 2 లక్షల 95 వేలు ఈ పద్దుక్రింద కేటాయించడం తగదు అని అన్నారు.

ప్రణాళిక అమలు జరుగుతున్న తీరు గూర్చి ప్రస్తావిస్తూ ఇలా అన్నారు: "గత మూడేండ్లలో 95 కోట్లు ప్రణాళికలకు ఖర్చు చేశాం, కాని ... పన్నులద్వారా ప్రభుత్వం ప్రజలనుండి రాబడుతున్న డబ్బు తప్ప, ప్రభుత్వ ఆదాయం ... పెంచటం ఎందుకు? ప్రణాళికకు కేటాయించిన మొత్తాలను ఖర్చు చేసే విధానంలో కూడా తీవ్రమైన లోపాలు కనిపిస్తున్నాయి. ఈ సంవత్సరానికి కేటాయించిన 22 కోట్లలో మొదటి 9 నెల...

... 17 కోట్లు మాత్రమే ఖర్చయినాయి. అంటే మిగతా 14 కోట్లు ... ఖర్చు చేయబడాలి అన్నమాట. ఇంత స్వల్పవ్యవధిలో ఇంత మొత్తం ఖర్చుచేయడం, ... పెట్టటానికి దారితీస్తుందికదా?" అని అన్నారు.

... బడ్జెట్ లో ... కేటాయించిన మొత్తాలు ఖర్చుకానందుకు శ్రీ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని విమర్శించారు.

... ప్రభుత్వం ... శ్రీ వెంకటేశ్వర్లు ...

... అన్నారు:

"... ఎన్. జి. వోలు ... ప్రభుత్వం ... సిబ్బంది ... పరిశీలించి ... ప్రభుత్వం ... ప్రతి ... జీతనాల ... సమస్యలు ... తప్పుదారి ... లేదు. జీతనాల సంఘం ...

(మిగతా 4వ పేజీలో)

వివిధరకాల సిగరెట్లపై సుంకాల హెచ్చింపు

ఆర్టుసిల్కు వస్త్రాలపై గజానికి ఆరు నయాపైసల సుంకం

కంపెనీలపై సంపదపన్ను రద్దు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి నేడు పార్లమెంటుకు తన బడ్జెటును ప్రతిపాదించుతూ బడ్జెట్‌లో వచ్చిన 82 కోట్ల రూపాయల లోటులోనూ నాలుగో వంతు సుంకాలు పెంచడంద్వారా భర్తీ చేయగలమని తెలియజేశారు.

వాణిజ్యపు డీజిల్ ఆయిల్ పైనా, వేపరైజింగ్ ఆయిల్ పైనా సుంకాన్ని ఇంపీరియల్ గ్యాలన్‌కు 40 నయాపైసల నుండి 80 నయాపైసలకు పెంచటానికి నిర్ణయించారు.

అలాగే లూబ్రికేటింగ్ ఆయిల్ పై ఎక్సైజు సుంకాన్ని టన్నుకు 40 రూపాయలనుండి 50 రూపాయలకు పెంచటానికి నిర్ణయించారు.

మోటారు టైర్లపై సుంకాన్ని 30 శాతంనుండి 40 శాతం వరకూ పెంచుతున్నారు. దానివలన 50 లక్షల రూపాయలు రెవెన్యూ రాగలదని అంచనా వేశారు.

ఆర్ట్ సిల్కు వస్త్రాలపై సుంకం గజానికి ఇదివరకు అర్థణా వుండగా దానినిప్పుడు ఆరునయాపైసలకు పెంచుతున్నారు. అలాగే రేయాన్ నూలుపైనకూడా సుంకం రేటును ఆరు శాతం పెంచటానికి నిర్ణయించారు. ఈ అదనపు పన్నుల మూలంగా 50 లక్షల రూపాయలు ఆదాయం రాగలదని అంచనా వేశారు.

ఖండసారి పంచదారపై ఎక్సైజ్ సుంకం పెరుగుతుంది. మామూలు సుంకం 5.60 శాతం వుంటుంది. అదనంగా పన్నుకు ... అదనంగా 70 నయాపైసల సుంకాన్ని విధిస్తారు.

వివిధ రకాల సిగరెట్లపై ఎక్సైజు సుంకాన్ని 16 శాతం పెంచారు. దీని మూలంగా ఒక కోటి 16 లక్షల రూపాయల ఆదాయం రాగలదని అంచనా వేస్తున్నారు.

సంపద పన్ను ... శాతాన్ని పెంచారు.

దేశంలోని కొన్ని ప్రాంతాల్లో ఉత్పత్తి అయ్యే తేయాకుపై ఎక్సైజు సుంకం రేటును తగ్గించడానికి నిర్ణయించారు. అదే సమయంలో ఎగుమతి సుంకాన్ని ... 26 నయాపైసలనుండి 24 నయాపైసలకు తగ్గించాలని కూడా నిర్ణయించారు.

వ్యక్తుల ఆదాయపు పన్ను విషయంలో ఇప్పుడున్న దానిలో ఎలాంటి మార్పును చేయలేదు.

కస్టమ్స్ సుంకాల విషయంలో ... ఎలాంటి మార్పులేదు. కాని ... సుంకాలు హెచ్చించబడిన వస్తువుల ... మాత్రం కస్టమ్స్ సుంకం పెరుగుతుంది. దీని మూలంగా 3 కోట్ల 65 లక్షల రూపాయలు అదనంగా రావచ్చును.

కంపెనీలపై సంపద పన్నును, అదనపు లాభాల పన్నును రద్దుచేసినట్లు కూడా ఆర్థికమంత్రి ప్రకటించారు. దీనిబదులు 20 శాతం ఇన్‌కమ్

(మిగతా 1వ పేజీలో)

బడ్జెట్ తుది అంచనాలు

(కోట్ల రూపాయలలో)

	బడ్జెట్ 1958 - 59	సవరించినవి 1958 - 59	బడ్జెట్ 1959 - 60
రెవెన్యూ	767.99	728.20	757.51
వ్యయం	796.01	788.15	839.18
లోటు	28.02	59.95	81.67

విశాలాంధ్ర

సోమవారం 2-3-1959

ఆహారమండలం రంపు

మద్రాసు రాష్ట్రం నుంచి కేరళరాష్ట్రానికి ధాన్యం ఎగుమతిని నిషేధించడంతో దక్షిణ ఆహారమండలం ప్రయుక్తి అత్యంత హాస్యాస్పదమైంది. అసలు యీ ఆహారమండలాన్ని 1957 ఆగస్టులో కేంద్ర ప్రభుత్వం ఏర్పరచిందేగాని, దాన్ని ఏనాడూ గౌరవించిన 'పాపాన' పోలేదు.

దక్షిణ ఆహారమండలంలో గల కేరళరాష్ట్రానికి 7 లక్షల టన్నులు, మద్రాసు రాష్ట్రానికి ఒక లక్ష టన్నులు, మైసూరుకు 50 వేల టన్నులు ఆహార ధాన్యాలకొరత వుంటుందనేది ఆనాటి అంచనా. ఆ కొరతకు సరిపడా ఆహార ధాన్యాలు ఆంధ్ర ప్రదేశ్‌లో మిగులుతాయని కూడా అప్పటి వూహ.

కాని ఆచరణలో దక్షిణ మండలంలోని రాష్ట్రాలు తమలో తాము సర్దుకోవడానికి కేంద్రప్రభుత్వం అవకాశం యివ్వలేదు. ఆ సర్దుబాటుచేసే బాధ్యతను తనకుగా తాను పుచ్చుకోనూ లేదు. ఆంధ్ర ప్రదేశ్‌లో బియ్యాన్ని సేకరించి దక్షిణ మండలానికి చెందని రాష్ట్రాలకు ఎగుమతి చేయడానికి కేంద్రప్రభుత్వమే పూనుకున్నది. మరోవైపు కేరళకు అదివరకు పంపుతున్న బియ్యాన్ని కూడా పంపడం మానుకున్నది.

కేరళలో ఆహార ధాన్యాల కొరత తీరేందుకు ప్రయివేటు వ్యాపారంద్వారా నెలకు పాతిక వేల టన్నులు దిగుమతి కాగా కేంద్రప్రభుత్వం నెలకు సగటున మరో పాతిక ముప్పదివేల టన్నులు గతంలో సప్లయి చేసేది. కాని గత సంవత్సరం దాదాపు నెలకు అయిదువేల టన్నులకు మించి సప్లయి చేయలేదు.

ఆంధ్రలో ధాన్యానికి ధరలను కేంద్ర ప్రభుత్వమే నిర్ణయించింది. కాని ఆ ధరకు ధాన్యాన్ని సేకరించి కేరళ ప్రభుత్వానికి అందించడానికి పూనుకోలేదు. ఆవిధంగా చేయమని ఆంధ్రప్రభుత్వాన్ని పురమాయించనూ లేదు. అందువల్ల మామూలు వ్యాపారస్తుని వల్లనే కేరళప్రభుత్వం ఆంధ్ర ప్రభుత్వంతో బేరమాడి మార్కెట్టులో ఎక్కువధర చెల్లించుకొని బియ్యం కొనుక్కోవలసివచ్చింది.

ఇంతకాలంగా కేంద్ర ప్రభుత్వం కేరళపట్ల చూపుతున్న ఈ వివక్షకు తోడు ఇప్పుడు మామూలు వ్యాపార సరళిని మద్రాసు రాష్ట్రంనుండి కేరళ రాష్ట్రానికి ఎగుమతి అయ్యే ధాన్యంపైకూడా నిషేధాన్ని విధించింది. మద్రాసు ప్రభుత్వం కోరినమీదట కేంద్ర ప్రభుత్వం యీ నిర్ణయం తీసుకున్నది. ఆంధ్రకూ కేరళకూ సరిహద్దులేదు. ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రయివేటు వ్యాపారం ద్వారా ధాన్యం తమిళనాడు పోతున్నది. అందులో కొంత అటునుంచే కేరళకూ వెళ్తున్నది. కనుక ప్రస్తుత నిషేధం ద్వారా మద్రాసునుంచేగాక ఆంధ్రనుండికూడా మామూలు వ్యాపార సరళిలో కేరళకు ధాన్యం అందనున్నదన్నమాట.

లోగడ ఆంధ్ర ముఖ్యమంత్రి సరిహద్దుల్లో అటునుంచి ఆంక్ష పెట్టడానికి తనకు అవకాశం కావాలని కోరారు. కాని కేంద్రం అందుకు అంగీకరించలేదు. కేంద్ర ప్రభుత్వానికి అప్పుడురాని ఆలోచన ఇప్పుడు వచ్చింది. పోనీ ఈ ఆంక్షను ఆంధ్రరాష్ట్ర సరిహద్దులకుకూడా వర్తింపచేసిందా అంటే అదీ లేదు.

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న యీ అవకతవక విధానంవల్లనే అనేక చిక్కులు ప్రజలకు కలుగుతున్నాయి. కేంద్రం రాజకీయ వివక్ష చూపడంవల్లనే కేరళ ప్రజలు ప్రత్యేక యిబ్బందులకు గురి అవుతున్నారు.

కేంద్రప్రభుత్వం యీ అనుచిత వైఖరిని విరమించుకొని ఆహారసమస్యా పరిష్కారానికి సమగ్రమైన పథకాన్ని అనుసరించాలి. రాష్ట్ర సరిహద్దుల్లో అనవసరమనుకున్న ఆంక్షలు పెట్టవచ్చు. హాస్యాస్పదమైన రూపంలో వుంచేకంటే ఆహారమండలాన్ని బద్దలుకొట్టవచ్చు. కాని మరోమార్గం చూపకుండా బాహులుకొట్టడం దుష్ఫలితాలకు దారితీస్తుంది. అవకాశమున్నచోట, ప్రకటించిన రేటుకు కేంద్ర ప్రభుత్వం స్వయంగాగాని రాష్ట్ర ప్రభుత్వాలద్వారాగాని ధాన్యాన్ని సేకరించాలి. స్థానిక ప్రజల అవసరాలు తీర్చేందుకు, ధరలను అదుపులో పెట్టేందుకు చౌకడిపోలను నెలకొల్పాలి. మిగులు ధాన్యాన్ని కొరత రాష్ట్రాలకు నిష్పక్షపాతంగా సరఫరాచేసే బాధ్యతను పుచ్చుకోవాలి.

సర్వోదయ మహాసభ అజ్మీర్‌లో

సర్వోదయనగర్ అజ్మీర్, ఫిబ్రవరి 28

ఆచార్యభావే నిర్మించనున్న శాంతిసేన కృషిలో నిర్మాణ కార్యకర్తలందరూ తోడ్పడవలసిందిగా శ్రీ జయప్రకాశ్ నారాయణ్, యిక్కడ సర్వోదయ మహాసభలో ప్రసంగిస్తూ అన్నారు.

సర్వోదయ సభలు నిన్న యిక్కడ ప్రారంభమైనాయి.

జయప్రకాశ్ తన ప్రసంగంలో ఇలా అన్నారు:

దేశంలోని సాయుధ బలాలను రద్దు చేయాలని, దేశరక్షణకై శాంతిసేనను నిర్మించాలని గాంధీజీ, [illegible] అంటున్నారు. అయితే శాంతిసేన, సమర్థవంతంగా దేశరక్షణ చేయగలదన్న విశ్వాసం ప్రజలకు ముందుగా కలగాలి అన్నారు.

విశ్వ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ పాల్గొనడం శాంతిసేన వీర్పాటు విషయమై [illegible] అన్నారు. అయితే నేటి ఆటు ముగింపులో, [illegible] శాంతిసేనకు [illegible] అన్నారు.

[illegible] దేశం వివిధ రంగాలలో పురోగమిస్తున్న స్థితిలో, ప్రజల కనీస కృషి లేకుండా అభివృద్ధి అంత సాధ్యంగా లేదన్నారు. అంతర్జాతీయ రంగంలో శాంతిస్థాపనకై కృషి చేయుటకు భారత ప్రభుత్వ విధానానికి తోడుగా శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు.

నిన్నటి సభలో ప్రసంగిస్తూ శ్రీ వినోబాభావే స్వాతంత్ర్యం సంపాదించుకున్న మన దేశ ప్రజలు తమ కష్టాల నివారణకు సత్యాగ్రహ పద్ధతి చేపట్టవలెనన్నారు.

సభకు శ్రీ దేబర్ అధ్యక్షత వహించారు.

శ్రీ దేబర్ తన ప్రసంగంలో నాగపూర్ కాంగ్రెసు తీర్మానాన్ని ప్రస్తావించి ఆ తీర్మానం వలన భారత గ్రామీణ పరిస్థితి బాగుపడగలదన్నారు. గ్రామదానం ఒక్కటే భూసమస్యకు పరిష్కారమని రుజువు తెలియజేశారు.

మహాసభకు రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, ప్రధాని నెహ్రూ సందేశాలు పంపారు.

సంఘ శాసనసభ స్పీకరు ను అభినందిస్తూ, ప్రతిపక్ష సభ్యులు 15 మంది ఒక తీర్మానానికి నోటీసు ఇచ్చారు.

సోవియట్ ప్రభుత్వ ప్రతినిధివర్గానికి ఢిల్లీలో స్వాగతం. కారులో వరుసగా ప్రతినిధివర్గ నాయకుడు అంద్రియన్, ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్, ముఖిత్దినోవ్.

గుంటూరులో 10 వేల మంది ప్రదర్శన

యస్. బి. హోం కోర్కెలను బలపరుస్తూ కమ్యూనిస్టుపార్టీ, కార్మికసంఘాల ఆధ్వర్యాన సభ

గుంటూరు, ఫిబ్రవరి 28

ప్రభుత్వోద్యోగుల కోర్కెలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ నిన్న సాయంత్రం కమ్యూనిస్టుపార్టీ, వివిధ కార్మికసంఘాల ఆధ్వర్యాన 10 వేలమంది ఊరేగింపు జరిపారు.

ఎన్. జి. ఓ. ల కోర్కెలను గురించి అంతకుముందు 2 రోజులుగా పట్టణ కార్మిక సంఘాలు, కమ్యూనిస్టుపార్టీ పట్టణంలో విస్తృత ప్రచారం చేసింది.

నిన్న పట్టణంలోని ఎన్. జి. ఓ. లందరూ పని నిలుపుదల దినోత్సవం జరిపి ప్రదర్శనగా వచ్చారు. ఆ సందర్భంలో వారి కోర్కెలను బలపరుస్తూ ప్రదర్శకులు నినాదాలు చేయబడ్డాయి.

ఊరేగింపు అనంతరం జరిగినబహిరంగ సభకు మున్సిపల్ సంఘం సోషలిస్టులూ, కార్మికనాయకులు అయిన శ్రీ కనపర్తి నాగయ్యగారు అధ్యక్షత వహించారు. 10 వేల మందికిపైగా ప్రజలు హాజరయ్యారు. ఎన్. జి. ఓ. ల కోర్కెలను తక్షణం పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ తీర్మానం చేశారు.

సభలో జిల్లాకమ్యూనిస్టు నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ, శాసనమండలి సభ్యులు శ్రీ కొల్లా వెంకయ్య, కార్మిక నాయకులు శ్రీ [illegible] కె. మల్లయ్య, లింగం, [illegible] మొదలగువారు ప్రసంగించారు.

విశాఖపట్నం

పని నిలుపుదల దినోత్సవ సందర్భంలో ఇక్కడ ప్రభుత్వ కార్యాలయాలన్నీ పూర్తిగా బందుఅయ్యాయి. సాయంత్రం యన్. జి. ఓ. లు, ఉపాధ్యాయులు, 4 వ తరగతి ఉద్యోగులు కలసి బ్రహ్మాండమైన సభ జరిపారు. అన్ని రాజకీయ పార్టీల, అన్ని కార్మిక సంఘాల నాయకులు వేదికపై ఆసీనులయ్యారు.

ఆంధ్రరాష్ట్రనిర్మాణ [illegible] తమవారిని ఇలాంటి పరిస్థితి [illegible] అన్నారు.

మున్సిపల్ కార్మికులు [illegible] 9 సంవత్సరాలనుండి [illegible] ఈ సభలో పాల్గొన్నారు.

స్థానిక యన్. జి. ఓ. ల సంఘం అధ్యక్షులు శ్రీ ప్రసాద్ అధ్యక్షత వహించారు. [illegible]

[illegible] అన్నారు.

[illegible] శ్రీ [illegible]

బంటుమిల్లి

ఉద్యోగుల కోర్కెలను బలపరుస్తూ బంటుమిల్లిలో పుష్పప్రభుత్వ ఆఫీసులన్నీ బందు అయినాయి. యన్. జి. ఓ. లు, [illegible] 95 మంది పని నిలుపుదల దినోత్సవంలో పాల్గొన్నారు.

[illegible]

తూర్పుజర్మనీతో ప్రత్యేక శాంతి సంధి విషయమై సోవియట్ నాయకులు తూర్పుజర్మనీ ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నారని [illegible] అన్నారు.

విజయవాడ మునిసిపల్ కార్మికుల హర్షం

విజయవాడ, ఫిబ్రవరి 27

[illegible]

విజయవాడ యస్. జి. వో. ల సభ

విజయవాడ, ఫిబ్రవరి 27

[illegible]

కేరళరాష్ట్ర గవర్నరు, శ్రీ బి. వి. రామమున్నారు మొదలగువారు శుభ సందేశాలు పంపించారు.

సందిగామలో ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షాకేంద్రం

విద్యామంత్రికి వినతిపత్రం

హైదరాబాద్, ఫిబ్రవరి 28

నందిగామలో కేంద్రంలో ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలలో పాల్గొనే విద్యార్థులను ఇంతకుపూర్వం అక్కడ లేనందున అన్ని పాఠశాలల విద్యార్థులను ఇక్కడికే రావలసి వచ్చేదని, [illegible] అందుచేత నందిగామలో ఒక కేంద్రాన్ని ఏర్పాటుచేయవలసినదిగా కోరుతూ [illegible] శ్రీ వెల్లంకి వెంకటేశ్వర్లుగారు రాష్ట్ర విద్యామంత్రికి వినతిపత్రం సమర్పించారు.

తూర్పు జర్మనీతో ప్రత్యేక శాంతి సంధి

సోవియట్ రష్యా సంప్రదింపులు ప్రారంభించవచ్చునని వార్త

బెర్లిన్, ఫిబ్రవరి 28

తూర్పు జర్మనీతో ప్రత్యేక శాంతి సంధి చేసుకోవాలన్న విషయమై నిర్ణయించుకొనేందుకు సోవియట్ ప్రధాని నికితా కృశ్చేవ్ త్వరలో తూర్పు జర్మనీ ప్రజా రిపబ్లిక్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపవచ్చునని జెనీవాలోని సోవియట్ రాయబార కార్యాలయ ప్రతినిధి ఒకరు అన్నారు.

కృశ్చేవ్ ఈ సంప్రదింపులకు లిప్జిగ్ [illegible] సందర్శించవచ్చునని ఆయన అన్నారు.

అయితే ఈ శాంతిసంధిపై సంతకాలు [illegible] అని ఆ ప్రతినిధి అన్నారు.

కృశ్చేవ్ కార్యక్రమం ఇంకా నిర్ణయం కాలేదన్నారు. అయితే ఆయన లిప్జిగ్ వస్తే అక్కడ అనేక [illegible] సోవియట్ రాయబార కార్యాలయ ప్రతినిధి యీ విషయం తెలిపారు.

తూర్పు జర్మనీతో ప్రత్యేక శాంతి సంధి విషయమై సోవియట్ నాయకులు తూర్పుజర్మనీ ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నారా అని ప్రశ్నించగా, [illegible]

రైతుసంఘ కార్యదర్శిపై దౌర్జన్యం

మిర్యాలగూడెం, ఫిబ్రవరి 22

మిర్యాలగూడెం తాలూకా రైతు సంఘ కార్యదర్శి శ్రీ కె. రాములుగారు ఈనెల 18వ తేదీ బాబాసాహెబు పేట గ్రామంలో వుండగా రఘుపతిరెడ్డి దేశముఖ్ పోలీసులతో వున్న కోటయ్య తదితరులు రాములుగారిని కొట్టి దేశముఖ్ గడీలోకి గుంజుకపోయి హింసించడానికి పూనుకున్నారు. ప్రజలు జోక్యంకలిగించుకోవడంతో ఆ కార్యకర్తను ఆ రాత్రి పోలీసుల్లో గడీలో బంధించారు.

రఘుపతిరెడ్డి దేశముఖ్ పంచాయితీ ఎన్నికలలో పోటీచేయడానికి [illegible] వుంటున్నారు.

కాంగ్రెస్‌లో చేరిన సోషలిస్టుల ప్రదర్శన

[illegible], ఫిబ్రవరి 27

[illegible] 22వ [illegible] కాంగ్రెస్ [illegible] 21వ తేదీ [illegible]

[illegible] 11 గంటలకు [illegible] శ్రీ [illegible]

సాయంత్రం, కాంగ్రెసులో [illegible] అక్కడనే సభ [illegible]

శ్రీ సాహెబ్, కొత్తగా కాంగ్రెసులో చేరిన శాసనసభ్యులు శ్రీ రాజమల్లంగారలు వేదిక నలంకరించగానే, అక్కడివారంతా లేచిపోయారు.

రొడేషియాలో ఆఫ్రికన్ల అరెస్టు

[illegible], ఫిబ్రవరి 28

[illegible] ఒక ప్రకటన చేశారు.

ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

మైసూరు శాసనసభ బడ్జెట్ సమావేశం

బెంగుళూరు, ఫిబ్రవరి 28

మైసూరు రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశం నేడు ప్రారంభమైంది. సంయుక్త మహారాష్ట్ర [illegible] సమితికి చెందిన ఒక [illegible] ప్రసంగం ప్రారంభం కాగానే [illegible] వాకౌట్ చేశారు.

కూచిపూడి నాట్యంపై గోష్ఠి

హైదరాబాదు, ఫిబ్రవరి 28

[illegible] శ్రీ [illegible]

[illegible]

సంగీతనాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ [illegible] కూచిపూడి నాట్య [illegible] పరిశీలనకు వనానికై రాష్ట్ర అకాడమీవారు ఒక పథకం తయారుచేసి తమ పరిశీలనకు పంపాలని కేంద్ర అకాడమీవారు ఒక తీర్మానం చేశారని వెల్లడించారు.

ఈ గోష్ఠి ఉపక్రమం రాష్ట్ర [illegible]

బెర్లిన్ సమస్య శాంతియుత పరిష్కారం

అవసరమని టిటో, నాజర్ల సంయుక్త ప్రకటన

దమాస్కస్, ఫిబ్రవరి 28

బెర్లిన్ సమస్యను, అణ్వాస్త్ర పాటవపరీక్షల నిలుపుదల సమస్యను, శాంతియుత చర్చలద్వారా పరిష్కరించుకోవాలని అగ్రరాజ్యాలకు విజ్ఞప్తిచేస్తూ టిటో, నాజర్‌లు ఒక సంయుక్త ప్రకటన చేశారు.

టిటో 9 రోజులుగా ఐక్య అరబ్ రిపబ్లిక్‌లో పర్యటించారు. రేపటితో వారి పర్యటన ముగుస్తుంది. టిటో నాజర్లు ప్రస్తుతం ఐక్యఅరబ్ రిపబ్లిక్‌లో అంతర్జాతీయ [illegible] అన్నారు.

వారు తమ సంయుక్త ప్రకటనలో ఇలా అన్నారు:

"బెర్లిన్ సమస్యను, అణ్వస్త్ర పరీక్షల నిలుపుదల సమస్యను శాంతియుత చర్చలద్వారా పరిష్కరించుకోవాలని అగ్రరాజ్యాలకు విజ్ఞప్తి చేస్తున్నాము."

"అల్జీరియాలో ప్రజలకు [illegible] స్వాతంత్ర్యం లభించాలి" అని కూడా వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

బ్రిటన్ అరబ్ రిపబ్లిక్ ఒప్పందంపై సంతకాలు

లండన్, ఫిబ్రవరి 28

బ్రిటన్, అరబ్ రిపబ్లిక్‌ల ఆర్థిక ఒప్పందంపై నేడు [illegible] సంతకాలు జరిగాయి.

1956 [illegible] ఈ ఒప్పందం [illegible]

ఈ ఒడంబడిక పత్రాన్ని లండన్, కైరోలలో ఒకేసారి విడుదల చేస్తారు.

భారతదేశంలో భూకమతాల స్వరూపం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

జాతీయ నమూనా సర్వేవారు (జూలై 1954 మార్చి 1957) కాలంలో సాగించిన ఎనిమిదో మజిలీ సర్వే ప్రకారం భారతదేశపు గ్రామాల్లో మొత్తం 6.5 కోట్ల కుటుంబాలు నివసిస్తున్నట్లు తేలింది.

1. వీరి అధీనంలో 31 కోట్ల ఎకరాల భూమివుంది. దేశవైశాల్యంలో యిది సూరింట 38 వంతులు. దేశంలో వ్యవసాయానికొక్కొన భూమితో పోలిస్తే నూరింట 61 వంతులు.

3. వీరిలో 1/5 వ వంతుఅంటే ఒక కోటిన్నర కుటుంబాలకు భూవసతి అంటూ లేదు. ఈ గ్రామాల్లోని కుటుంబాల్లో సుమారు నాలుగోవంతు మనిషి ఒక ఎకరంకన్నా తక్కువ భూమి కలిగివున్నారు. సగానికి కొంచెం తక్కువమందికి అసలు భూమి లేదు. వున్నా, ఎకరంకన్నా తక్కువే. గ్రామాల్లోవున్న అన్ని కుటుంబాల యాజమాన్యంలోనూగల భూమిలో 28 వంతు నాటికి ఒకటికి కొంచెం మైచిలుకు.

4. ఈ కుటుంబాలలో నాలుగింట మూడు వంతులకు అసలుభూమి లేనే లేదు. లేదా 5 యకరాలకు తక్కువగా వుంది. మొత్తం భూవైశాల్యం కిన్నా 2.5 వాటా ఆరింట ఒక వంతు.

5. ఈ అన్ని కుటుంబాల యాజమాన్యంలోనువున్న సగటు భూమి 4.7 ఎకరాలు. యిందులో అసలుభూమి లేనటువంటి వారిని కూడా చేర్చి యీ నాపాయా లెక్క కట్టారు.

6. గ్రామాల్లో వున్న మొత్తం కుటుంబాల్లో నూరింట 63.5 వంతులు తమ భూములకు కౌలుకివ్వలేదు. 12.5 వంతులమంది కొంతవరకుకౌలుకిచ్చారు. నూరింట 2 వంతులమంది తమ భూమి నంతనూ పూర్తిగా కౌలుకిచ్చారు. మిగిలిన 22 వంతుల మందికి అసలు భూవసతిలేదు.

7. కుటుంబాల్లో నూరింట 61 వంతులు తమ భూమిని వ్యక్తిగతంగానే సాగుచేసుకుంటున్నారు. ఈ సర్వే ప్రకారం కొన్ని జనాభా మండలాల్లో యిటువంటి కుటుంబాలు నూటికి 61 వంతులకు పైగా వున్నాయి.

8. దేశంమొత్తంమీద కుటుంబాల్లో నూరింట 10 వంతులు యితరులతో కలసి వుమ్మడిగా భూవసతి కల్గి వున్నాయి. నూరింట 6 వంతులు కేవలం వుమ్మడిగా భూమి చేసుకుంటున్నాయి. మిగతా నాలుగు వంతులు వుమ్మడిగాను, వ్యక్తిగతంగాను కూడా భూమిని చేసుకుంటున్నాయి. మొత్తం భూమిలో నూరింట ఎనిమిదో వంతు వుమ్మడి మాగాణిమెంటు క్రింద వుంది.

ఆరుగురు కాంగ్రెస్ సభ్యుల రాజీనామా

వినుకొండ, ఫిబ్రవరి 25

పలనాడు తాలూకా మొగిలిచర్ల గ్రామంలో 6 గురు కాంగ్రెస్‌సభ్యులు రాజీనామాఇచ్చి, కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వం ఇప్పించవలసిందిగా, తాలూకా పార్టీకి దరఖాస్తులు పెట్టుకున్నారు.

రాజీనామా పెట్టినవారి పేర్లు ఇవి: శ్రీయుతులు బుర్రి కోటయ్య, అంచూరి వెంకటేశ్వర్లు, గుమ్మడివెళ్ళి శ్రీనివాసరావు, దోర్నబోయిన ఇద్దిగిరి, వి. వెంకటనర్సు, యామగంటి రామచంద్రం.

కాంగ్రెస్‌లో దినదినం పెరిగిపోతున్న అవినీతి, లంచగొండితనం, బంధుప్రీతి వల్ల తమలోటివారు కాంగ్రెస్‌లోఉండి ప్రజలకు సేవచేయలేమని, అందుకే రాజీనామా ఇస్తున్నామని వీరు తెలియజేశారు.

కంతాయపాలెం గ్రంథాలయస్థాపన

మాచుకోట(?), ఫిబ్రవరి 18

కంతాయపాలెం గ్రామస్థులతో ఏర్పాటైన శాశ్వత గ్రంథాలయ నిర్వాహక కమిటీ ఆహ్వానంపై మానుకోట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ జె. మన్‌మోహన్‌రెడ్డి గ్రంథాలయ భవననిర్మాణమునకు శంఖుస్థాపన జరిపారు. ఆ సందర్భమున జరిగిన సభకు శ్రీ జె. జనార్దన్‌రెడ్డి అధ్యక్షత వహించారు. పలువురు ప్రముఖులు గ్రంథాలయ ప్రాశస్త్యం, దాని అవసరము గూర్చి వివరించారు.

మధ్యాహ్నం శ్రీ జె. మన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన తాలూకా కార్యకర్తల సమావేశము జరిగింది. పలుప్రదేశముల నుండి దాదాపు 60 మంది కార్యకర్తలు హాజరైనారు.

సమావేశములో శ్రీ నల్లపు పిచ్చయ్య, శ్రీ కె. లక్ష్మారావు, శ్రీ ఎ. హెచ్. సుందరరామయ్య, శ్రీ ఎం. ఆర్. కర్మ, శ్రీ పులి సంజీవరెడ్డి మొదలగు వారు రాబోవు పంచాయితీ ఎన్నికలనుగురించి వివరించారు. అధికార కాంగ్రెసువారు తమ వ్యతిరేకులపై విపక్షతా కార్యముగా కేసులుపెట్టించి నాయకత్వము నిలబెట్టుకొనుటకు పాటుపడుచున్నారని, ఎలక్షన్లలో నానాగ 'డవచేసి ప్రజాహితైకకర్తలను బెదరగొట్టి ప్రయత్నము చేయుచున్నారని, కార్యకర్తలపై దొంగకేసులు పెట్టించుచున్నారని అట్టివాటికి బెదరక కార్యకర్తలంతా ప్రజలను సమీకరించి ప్రజాద్రోహ శక్తులను ఓడించవలయునని వక్తలు ప్రసంగించారు.

అధ్యక్షులు ప్రస్తుత నాయకవర్గము వారు ప్రజా సహకారముతో ఎన్నికై ఇప్పుడు ప్రజా కంటకులుగా తయారైనారని, ప్రజలంతా వీరిపై అవిశ్వాసమును వ్యక్తంచేయవలయునని, గ్రామస్తులంతా ఏకమై మంచివారిని ఎన్నుకొని పంచాయితీబోర్డును స్థాపించుకోవాలని ఉపన్యసించారు.

రాత్రి శ్రీ మనోహర్‌రావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరుపబడెను. సభకు దాదాపు 1200 మంది హాజరైరి. సభలో శ్రీ అప్పె వెంకటరామయ్య మొదలగువారు ప్రసంగించారు.

పులివాతబడ్డ యువకుడు

ఇనుమెళ్ళ, ఫిబ్రవరి 24

వినుకొండ తాలూకా ఇనుమెళ్ళ దగ్గర భద్రుపాలెం గ్రామంలో, గుంటూరుపాలెం తోటకు కావలి వెళ్ళి యుండిన్న వీరయ్య అనే యువకుడ్ని ఫిబ్రవరి 23వ తేదీ రాత్రి పులి లాగుకొని పోయి తినివేసింది. ఒక కాలు మాత్రం మిగిలింది.

ఈ పులి ఇనుమెళ్ళ, భద్రుపాలెం పొలిమేరలలో నున్న అడవిలో సుమారు నెల క్రితం వచ్చి, ఆనాటినుండి తోట్లవద్ద పశువులను చంపుతున్నది.

ఈ పులిని చంపినవారికి రు 116 లు బహుమానం ఇస్తామని శ్రీ పాలగాని వెంకటేశ్వరరావుగారు (కార్యదర్శి, గ్రామ కమ్యూనిస్టుపార్టీ ఇనుమెళ్ళ, వినుకొండ తాలూకా, గుంటూరుజిల్లా) ప్రకటిస్తున్నారు.

శ్రీ అక్కినేని నాగేశ్వరరాయ కళాశాల భవనాలు

డాక్టరు వి. యస్. కృష్ణగారిచే గుడివాడలో శంకుస్థాపన

గుడివాడ, ఫిబ్రవరి 26

